@netifocusnews @focustv www.netifocusnews.com

TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

COMPLIMENTARY COPY

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | శనివారం, 28 అక్టోబర్ 2023 | సంపుటి: 01 | సంచిక : 24 | పేజీలు: 04


## కులం, మతం, గుణం చూసి ఓటెయ్యండి



- నా కులం అభివృద్ధి..
- నా మతం సంక్షేమం
- మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

వివరాలు 02లో..

## కాంగ్రెస్ అంటేనే.. జూటాకోర్ పార్టీ

- మంత్రి హరీశ్ రావు

నేటి ఫోకస్ న్యూస్, అందోల్-అక్టోబర్ 27:

కాంగ్రెస్ అంటేనే జూటాకోర్ పార్టీ నెరవేరని హామీలివ్వడం...ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోవడం కాంగ్రెస్ పార్టీ నైజమని మంత్రి హరీష్‌రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ 2009లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, ఆ పార్టీని నమ్మితే మిగతా 2లో..



## త్వరలో నేరచట్టాల బిల్లుకు ఆమోదం

- ప్రజాధికారాలను సురక్షితంగా ఉంచడమే ధ్యేయం
- నేడు భారత్‌లో సవాళ్లు విసురుతున్న వ్యవస్థీకృత నేరాలు..
- ఐపీఎస్‌ల పాసింగ్ అవుట్ పరేడ్‌లో అమిత్‌షా

2





## బీజేపీ గెలిస్తే.. బీసీ సీఎం

### అవకాశమివ్వండి.. చేసి చూపుతాం

### సూర్యాపేట సభలో కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడి

నేటి ఫోకస్ న్యూస్, సూర్యాపేట-అక్టోబర్ 27:

**మాకు అధికారం** కట్టబెడితే బీసీ వ్యక్తిని తెలంగాణ సిఎం చేస్తామని కేంద్రహోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ నేతను సీఎంగా చేస్తామని అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం నాడు సూర్యాపేటలో బీజేపీ జనగర్జన సభ నిర్వహించింది. ఈ సభలో అమిత్ షా మాట్లాడుతూ..కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో ధ్వజమె త్తారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పే ధైర్యం కేసీఆర్‌కు ఉందా? బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం. బీజేపీని గెలిపిస్తే బీసీ నేతను సీఎం చేస్తాం. తెలంగాణకు బిఆర్ఎస్, కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్‌కు కుటుంబ రాజకీయాలే ముఖ్యం. కేటీఆర్‌ను సీఎం చేయడమే కేసీఆర్ మిగతా 2లో..

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంద్



### దళితబంధుకు జైభీమ్ అంటారు

- అవకాశాల కోసం పార్టీలు మారే వారిని నమ్మొద్దు
- గతపాలకులు రైతులకు రూపాయి ఇవ్వలేదు
- రైతుబంధుతో అన్నదాతలకు ఎదురు డబ్బులు ఇస్తున్నాం
- 'సీతారామ' పూర్తయితే జిల్లాలో కరవు మాయం
- రూ.400కే సిలిండర్ అందజేస్తాం
- పాలేరు ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

నేటి ఫోకస్ న్యూస్, పాలేరు-అక్టోబరు 27:

**పార్టీల వైఖరిని** పరిశీలించి.. ప్రజలు ఓట్లు వేయాలని బీఆర్?ఎస్? అధినేత, సీఎం కేసీఆర్ సూచించారు. అవకాశాల కోసం పార్టీలు మారే వారిని నమ్మి ఓటు వేయొద్దని హితవు పలికారు. డబ్బు కట్టల అహంకారంతో వచ్చే వారికి అవకాశం ఇవ్వొద్దన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాంరాం.. మిగతా 2లో..





## హస్తం గూటికి రాజగోపాల్ రెడ్డి

- కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న రవీందర్ రెడ్డి, సంతోష్ కుమార్

2


## కాంగ్రెస్ అంటనే.. రైతు వ్యతిరక..

- రైతుబంధుపై ఈసీకి ఫిర్యాదు దుర్మార్గం
- రైతులు ఓట్లు వేయరనే ఇలాంటి చర్యలు
- ఈ ఎన్నికల్లో వారికి రైతులు బుద్ది చెప్పడం ఖాయం
- ఈసీకి ఫిర్యాదుపై మండిపడ్డ మంత్రి ఎర్రబెల్లి

వరంగల్, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 27:

రైతులకు కాంగ్రెస్ వ్యతిరేకమని మరోమారు రుజువయ్యిందని,ఇవాళ రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. మూడుగంటల కరెంట్ చాలన్నోళ్లు ఇప్పుడు, రైతుబంధు ఆపాలని చేస్తున్న ప్రయత్నాలు ఆ పార్టీ నిజస్వరూపాన్ని మరోమారు బయటపెట్టిందని అన్నారు. 2004 నుంచి 2014 వరకు అధికారంలో ఉండి నీళ్లు మిగతా 2లో..





## అసెంబ్లీ ఎన్నికలపై పోలీసుల నజర్

### 8 జిల్లాల్లో మావోయిస్టుల ముప్పు

### 614 పోలింగ్ కేంద్రాలకు పటిష్ట భద్రత

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబరు 27:

ఇప్పటి వరకు జరిగింది ఒక ఎత్తు.. జరగబోయేది మరో ఎత్తు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను కేంద్ర సంఘం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుంది. అందుకే అసెంబ్లీ ఎన్నికలపై తెలంగాణ పోలీసులు ప్రత్యేక నజర్ వేశారు. ఓట్ల కోసం అల్లర్లు, ప్రలోభాలు, మద్యం, డబ్బు రవాణా జరిగే మిగతా 2లో..

## 45 మందితో కాంగ్రెస్ రెండో జాబితా


### మూడో జాబితాలో మిగిలిన 20 స్థానాల్లో అభ్యర్థుల పేర్లు..

### రాజగోపాల్‌రెడ్డికి మునుగోడు సీటు కేటాయింపు

### రెండు, మూడు రోజుల్లో మూడో జాబితా రిలీజ్?

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్/న్యూఢిల్లీ-అక్టోబర్ 27:

**మొదటి లిస్టును విడుదల** చేసిన పన్నెండు రోజుల కసరత్తు తర్వాత కాంగ్రెస్ పార్టీ సెకండ్ లిస్టును శుక్రవారం సాయంత్రం విడుదల చేసింది. మొత్తం 45 నియోజక వర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. మిగిలిన 20 స్థానాల్లో అభ్యర్థుల పేర్లు మూడవ జాబితాలో ఖరారు కానున్నాయి. సీపీఐ, సీపీఎం, తెలంగాణ జన సమితి లాంటి పార్టీలకు కూడా మూడవ జాబితాలోనే సీట్లు ఫైనల్ కానున్నాయి. వచ్చే నెల 3న మిగతా 2లో..




నిత్య నూతనంగా వెలువడుతూ..

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెలను.

ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.

9848488596

నేటి ఫోకస్ న్యూస్



## త్వరలో నేరచట్టాల బిల్లుకు ఆమోదం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–అక్టోబరు 27:

75వ బ్యాచ్ ఐపీఎస్ ట్రైనీలు శిక్షణా కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా ముఖ్య అతిథిగా వచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న 175 మంది ఐపీఎస్‌లకు తమ సందేశాన్ని ఇచ్చారు. త్వరలోనే ఆంగ్లేయుల మూడు చట్టాలను మార్పు చేసి.. కొత్త చట్టాలతో భారత్? ముందుకు సాగుతోందని తెలిపారు. వివిధ రకాల వ్యవస్థీకృత నేరాలు నేడు భారత్?లో సవాళ్లు విసురుతున్నాయని అమిత్ షా పేర్కొన్నారు. క్రిప్టో కరెన్సీతో దేశ ఆర్థికవ్యవస్థ బలహీనానికి యత్నిస్తున్నారని.. హవాలా, నకిలీ నోట్ల కట్టడికి మరింత పటిష్ఠంగా పోరాడాలని సూచించారు. శిక్షణ పూర్తైన ఐపీఎస్‌లు ఈ సమస్యలపై పోరాడతారనే నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని నేషనల్ పోలీస్‌అకాడమీలో 75వ బ్యాచ్ ఐపీఎస్‌ల పాసింగ్ అవుట్ పరేడ్‌లో ముఖ్య అతిథిగా కేంద్ర హెూంమంత్రి అమిత్? షా పాల్గొన్నారు. ట్రైనీ ఐపీఎస్?ల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ బ్యాచ్?లో శిక్షణ పూర్తి చేసుకున్న 175 మంది ట్రైనీ ఐపీఎస్?లకు కృతజ్ఞతలు తెలిపారు. టాపర్?గా నిలిచిన కాలియాకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం తెలుగు రాష్ట్రాలకు 14 మంది ట్రైనీ ఐపీఎస్?ల ను కేటాయించారు. : ఆంగ్లేయుల కాలం నాటి 3 నేర చట్టాలు సీఆర్‌పీసీ, ఐపీసీ, ఎవిడెన్స్?ను మార్చాల్సి ఉందని అమిత్ షా అభిప్రాయపడ్డారు. మూడు చట్టాల్లో కేంద్ర ప్రభుత్వం మార్పులు చేసి.. పార్లమెంటు ముందు ఉంచిందని గుర్తు చేశారు. త్వరలోనే నేర చట్టాలకు సంబంధించిన బిల్లు ఆమోదం పొందుతుందని అమిత్? షా అన్నారు. ఆంగ్లేయుల చట్టాలు పోయి.. భారత్? చేసిన కొత్త చట్టాలతో ముందుకు సాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. శాసనాలను సురక్షితంగా ఉంచడమే పాత చట్టాల ఉద్దేశమని.. ప్రజల అధికారాలను సురక్షితం గా ఉంచడం కొత్త చట్టాల ఉద్దేశమని వివరించారు. శం శతాబ్ది ఉత్సవాల్లో ఉన్నప్పుడు ప్రస్తుత ట్రైనీ ఐపీఎస్?లు కీలక స్థానాల్లో నిలబడతారు. దేశం రుణం తీర్చుకోవటానికి మీకు ఎంతో మంచి అవకాశం లభించింది. దేశాన్ని ప్రపంచంలోనే ముఖ్య స్థానంలో నిలపడానికి మీకు సదవకాశం వచ్చింది. దేశాన్ని రాబోయే 25ఏళ్లలో ప్రపంచంలో అన్ని రంగాల్లో నిలిపేందుకు ప్రధాని మోదీ ప్రణాళిక రచించారు. దీన్ని ముందుకు తీసుకెళ్లేందుకు మీరంతా మీవంతు పాత్ర పోషించాలి. ఎన్పీఏ ఏర్పడిన 75 ఏళ్లలో ఎంతో మంది ఐపీఎస్?లకు ఇక్కడ శిక్షణ పూర్తి చేసుకొని దేశానికి సేవ అందించారని తెలిపారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించామని.. ఐపీఎస్? శిక్షణ పొందిన వారిలో మహిళలు ఉన్నారని అమిత్ షా తెలిపారు. ఎన్నో సంఘర్షణల తర్వాత భారత్?కు స్వాతంత్ర్యం వచ్చిందని.. మహానుభావుల బలిదానాల ద్వారా స్వాతంత్ర్యం లభించిందని చెప్పారు. నేడు విశ్వయవనికపై భారత్? సత్తా చాటుతోందని ఉద్ఘాటించారు. కర్తవ్య నిర్వహణలో 36 వేలకు పైగా పోలీసులు బలిదానాలు ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం సూర్యాపేటలో బీజేపీ నిర్వహించే బహిరంగ సభలో అమిత్ షా పాల్గొననున్నారు.

## హస్తం గూటికి రాజగోపాల్ రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–అక్టోబరు 27:

భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హస్తం గూటికి చేరారు. గురువారం రాత్రి కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మాణిక్ రావు ఠాక్రే సమక్షంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రాజగోపాల్ రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ టి. సంతోష్ కుమార్ కూడా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గురువారం ఉదయమే ఢిల్లీ చేరుకున్న రాజగోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి మధ్యాహ్నం ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిశారు. ఆయనతో సుమారు 40 నిమిషాల పాటు మంతనాలు సాగించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాపై ఆ పార్టీ అధిష్టానం ఢిల్లీలో కసరత్తు చేస్తున్న సమయంలోనే ఈ ముగ్గురు నేతలు ఢిల్లీలో అధిష్టానం పెద్దలతో సమావేశాలు నిర్వహించారు. అయితే తాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు పోటీ చేస్తున్న గజ్వేల్ నుంచి పోటీ చేయడానికి సైతం సిద్ధంగా ఉన్నానంటూ రాజగోపాల్ రెడ్డి చెప్పినట్టు తెలిసింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని చెప్పినట్టు సమాచారం. కేసీ వేణుగోపాల్‌తో పాటు మరికొందరు పార్టీ పెద్దలను ముగ్గురు నేతలు భేటీ అయ్యారు. గురువారం రాత్రి గం. 9.30 సమయంలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిశారు. అనంతరం వారంతా మహారాష్ట్ర సదన్‌లో మాణిక్ రావ్ ఠాక్రేను కలిశారు. ఆయన సమక్షంలోనే కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని కూడా తీసుకున్నారు. శుక్రవారం ఉదయం గం. 9.30కు కాంగ్రెస్ సెంట్రల్ వర్కింగ్ కమిటీ సమావేశం ఉన్నందున.. టికెట్ ఆశిస్తున్న ఈ ముగ్గురు నేతలు ఆ సమయానికి పార్టీలో చేరి ఉంటేనే అభ్యర్థిత్వాలను పరిశీలించడం సాధ్యపడుతుందని కాంగ్రెస్ అధిష్టానం తేల్చి చెప్పింది. దీంతో శుక్రవారం రాహుల్ గాంధీ సమక్షంలో పార్టీలో చేరాలనుకున్న రాజగోపాల్ రెడ్డి తదితరులు గురువారం రాత్రే పార్టీ కండువగా కప్పుకోవాల్సి వచ్చింది. శుక్రవారం ఉదయం గం. 9.00కు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను ఆయన నివాసంలో రాజగోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సంతోష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలవనున్నారు. అనంతరం ఖర్గే సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశానికి హాజరుకానున్నారు. శుక్రవారం మధ్యాహ్నం లోగా పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశం ముగించి, టీ–కాంగ్రెస్ నాయకత్వం హైదరాబాద్ తిరుగు ప్రయాణం కానున్నట్టు తెలిసింది. అక్టోబర్ 28 నుంచి ప్రారంభించనున్న కాంగ్రెస్ పార్టీ బస్సు యాత్ర నేపథ్యంలో నేతలు కసరత్తును శుక్రవారం మధ్యాహ్నానికి పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఇందుకు సంబంధించిన వర్క్ అవుట్ కూడా పూర్తి చేసినట్టు తెలిసింది.

## కాంగ్రెస్ అంటేనే.. జూటాకోర్ పార్టీ

(మొదటి పేజీ తరువాయి..)

మోసపోతామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటకలో కాంగ్రెస్ దుష్ట పాలనను చూస్తే ప్రజలకు అర్థమవుతుందన్నారు. శుక్రవారం అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ వట్‌పల్లిలో నిర్వహించిన అలయ్–బలాయ్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అంటేనే నయవంచన... బీఆర్‌ఎస్ అంటే ప్రజల్లో ఒక నమ్మకం ...భరోసా అని ఆయన అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సీఎం కేసీఆర్ ఆనాడు 11 రోజుల పాటు అమరదీక్షను చేపట్టి ఢీల్లీ మెడలు వంచి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించాడని, ప్రతిపక్ష పార్టీలు రాష్ట్రాన్ని ఆగం చేసేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలకు ప్రజల్లో మంచి స్పందన వస్తుందని, కాంగ్రెస్ పార్టీ వాళ్లు అవే పథకాలను కాపీ కొడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు 11 సార్లు గెలిపిస్తే వ్యవసాయాన్ని దండగ చేసిందని, ఆదే బీఆర్‌ఎస్ పార్టీని రెండు పర్యాయాలు గెలిపిస్తే 11 సార్లు రైతు బంధు ఇచ్చి, వ్యవసాయాన్ని పండుగ చేసిందన్నారు. వ్యవసాయానికి 24 గంటలు ఎందుకని మూడు గంటలు సరిపోతుందని కాంగ్రెస్ పార్టీ అంటుందన్నారు. మూడు గంటల కరెంట్ అంటే రైతులు కాంగ్రెస్ వాళ్ల దౌడ పళ్లు రాలగొడతారన్నారు. కేసీఆర్‌కు పనితనమే తెలుసునని, పగతనం తెలియదని, అలా చేసుంటే కాంగ్రెస్ వాళ్లు సగం మంది జైల్లో ఉండేవారన్నారు. 'పల్లె పల్లేనా పల్లేర్లు మొలిచే', 'నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు' అని గొరటి వెంకన్న రాసిన పాటను నేడు తిరగ రాయాల్సిన పరిస్థితులను బీఆర్‌ఎస్ సర్కార్ తీసుకొచ్చిందన్నారు. బొంబాయి, దుబాయ్ ప్రాంతాలకు వలసలు పూర్తిగా తగ్గాయని, నాడు కైకిలు దొరకలేదని, నేడు కైకిలోల్లు దొరకని పరిస్థితి ఉందన్నారు. నాడు సింగూరును ఎండగొడితే, నేడు సింగూరును నింపేలా ప్రణాళిక చేశారన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధ్..





(మొదటి పేజీ తరువాయి..)

దళితబంధుకు జైభీమ్ అంటారన్న ఆయన.. రైతు బంధు, కరెంట్ వద్దు అనే కాంగ్రెస్‌ను ఓడించాలన్నారు. తెలంగాణ కోసం 24 ఏళ్ల క్రితం గులాబీ జెండా ఎత్తానని బీఆర్‌ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. పిడికెడు మందితో ఉద్యమం ప్రారంభించినప్పుడు కొందరు నవ్వారని గుర్తు చేసుకున్నారు. ఐక్క పలచని వ్యక్తి ఏం చేస్తారని అవహేళన చేశారన్నారు. రాష్ట్ర ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ ఒక దశలో మోసం చేసిందని ఆరోపించారు. తెలంగాణ కోసం నిరాహార దీక్షకు దిగితే తనను ఖమ్మం జైలులోనే పెట్టారని సీఎం గుర్తు చేసుకున్నారు. ఖమ్మం జిల్లా పాలేరులో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన.. ఈ మేరకు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్నికల వేళ.. పార్టీల వైఖరిని పరిశీలించి ప్రజలు ఓట్లు వేయాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. అవకాశాల కోసం పార్టీలు మారే వారిని నమ్మి ఓటు వేయొద్దని హితవు పలికారు. డబ్బు కట్టల అహంకారంతో వచ్చే వారికి అవకాశం ఇవ్వొద్దన్నారు. రాష్ట్ర సంపద పెరుగుతున్నా కొద్దీ.. సంక్షేమ పథకాలు పెంచుతున్నామని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే గతంలో ఏ పాలకులూ రైతులకు రూపాయి ఇవ్వలేదన్న కేసీఆర్?.. రైతుబంధు పథకం తెచ్చి అన్నదాతలకు ఎదురు డబ్బులు ఇస్తున్నామని తెలిపారు. కర్షకుల బాధలు తనకు తెలుసని.. అందుకే రైతుబంధు తెచ్చానని వెల్లడించారు. ధాన్యం దిగుబడిలో పంజాబ్ తర్వాత స్థానానికి చేరుకున్నామన్నారు. ఈ క్రమంలోనే సీతారామా ప్రాజెక్టు పూర్తయితే.. ఖమ్మం జిల్లాలో కరవు అనేదే ఉండదని కేసీఆర్? పేర్కొన్నారు. రైతుబంధు ఉండాలో వద్దో.. ప్రజలు నిర్ణయించుకోవాలన్నారు. రైతు బంధు, కరెంట్ వద్దు అనే కాంగ్రెస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాంరాం.. దళితబంధుకు జైభీమ్ అంటారని.. డబ్బు కట్టలతో ప్రజలను కొంటామనుకునే వారికి బుద్ధి చెప్పాలని హితవు పలికారు. ఈ క్రమంలోనే తుమ్మల నాగేశ్వర్‌రావు పువ్వాడ అజయ్ చేతిలో ఓడిపోయారని కేసీఆర్ గుర్తు చేశారు. స్నేహితుడనే ఉద్దేశంతో ఓడిపోయిన వ్యక్తిని పిలిచి మంత్రి పదవి ఇచ్చానన్నారు. బీఆర్‌ఎస్‌కు తుమ్మల అన్యాయం చేశా రో.. తుమ్మలకు బీఆర్‌ఎస్ అన్యాయం చేసిందో ఆలోచించాలన్నారు. అహంకారపూరితంగా మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలకు బుద్ధి చెప్పాలని కేసీఆర్? స్పష్టం చేశారు.రైతుబంధు ఉండాలో.. వద్దో.. ప్రజలు నిర్ణయించుకోవాలి. రైతుబంధు, కరెంటు వద్దు అనే కాంగ్రెస్‌ను ఓడించాలి. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాంరాం.. దళితబంధుకు జైభీమ్ అంటారు. డబ్బు కట్టలతో ప్రజలను కొంటామనుకునే వారికి బుద్ధి చెప్పాలి. తుమ్మల నాగేశ్వర్‌రావు అజయ్ చేతిలో ఓడిపోయినా.. స్నేహితుడనే ఉద్దేశంతో పిలిచి మంత్రి పదవి ఇచ్చాను. బీఆర్?ఎస్?కు తుమ్మల అన్యాయం చేశారో.. తుమ్మలకు బీఆర్?ఎస్ అన్యాయం చేసిందో ఆలోచించాలని అన్నారు. పాలేరు నియోజకవర్గం మొత్తం దళితబంధు అమలు చేస్తామని కేసీఆర్ తెలిపారు. దశల వారీగా అందరికీ దళితబంధు వర్తింపజేస్తామన్నారు. అహంకారపూరితంగా మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలకు బుద్ధి చెప్పాలన్న కేసీఆర్?.. బీఆర్?ఎస్? మళ్లీ గెలిస్తే.. 93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం ఇస్తామన్నారు. 93 లక్షల కుటుంబాలకు కేసీఆర్ బీమా అమలు చేస్తామని.. కేంద్రం పెంచిన గ్యాస్ ధర భారం భరించి.. రూ.400కే సిలిండర్ ఇస్తామని స్పష్టం చేశారు.

## అసెంబ్లీ ఎన్నికలపై పోలీసుల నజర్

(మొదటి పేజీ తరువాయి..)

అవకాశం ఉండటంతో గట్టి నిఘా పెట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా 100 కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు బలగాలను రంగంలోకి దింపింది. వీరితో పాటు రాష్ట్ర పోలీస్ సిబ్బంది ఎన్నికల విధుల నిర్వాహణకు సిద్ధమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపైకి వచ్చే వాహనాలు, కొత్త వ్యక్తుల్ని తనిఖీలు చేసేందుకు ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. పోలీస్ బూత్‌ల దగ్గర గట్టి బందోబస్తు పెట్టారు. ఈ క్రమంలోనే తెలంగాణలోని ఎనిమిది మావోయిస్టు ప్రభావిత జిల్లాల్లో 614 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక ప్రాంతాలుగా ఎన్నికల అధికారులు గుర్తించారు. ఎన్నికలను అడ్డుకునే ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు రాష్ట్ర పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలను భారీ సంఖ్యలో మోహరిస్తున్నారు. ముఖ్యంగా వామపక్ష తీవ్రవాద ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలను నిర్వహించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంది ఎన్నికల కమిషన్. ముఖ్యంగా మావోయిస్ట్ ప్రాంతాలపై పోలీసులు ప్రత్యేక వ్యూహం రచిస్తున్నట్లు సమాచారం. కొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి, రామగుండం, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, మహబూబాబాద్, నిర్మల్ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలుగా పోలీసులు గుర్తించారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని 28 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 614 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు గుర్తించింది ఎన్నికల సంఘం. వీటిలో ఎక్కువ భాగం ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్నాయని తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వికాస్ రాజ్ తెలిపారు. మరోవైపు ఖమ్మం జిల్లాలో కొందరు రాజకీయ నేతలకు మావోయిస్టులు వార్నింగ్ లెటర్లు కూడా జారీ చేసిన నేపథ్యంలో.. పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. సమీప ప్రాంతాలలో ఏరియా ఆధిపత్యం కోసం కేంద్ర సాయుధ పోలీసు బలగాలతో ప్రత్యేక పార్టీ కేటాయించడం జరిగింది.

## కాంగ్రెస్ అంటనే.. రైతు వ్యతిరక..

(మొదటి పేజీ తరువాయి..)

ఇవ్వకపోయినా నీటి తీరువా వసూలు చేశారు. పండిన పంటలను కొనలేదు. మోటార్లు కాలే పరిస్థితి. పాములు, తేళ్లు కుట్టి చనిపోయిన పరిస్థితి. ఇవాళ ఆ పరిస్థితి లేదు. 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. సాగునీటి సౌకర్యం అందించాం. పండిన పంట కొంటున్నాం. రైతును రాజు చేశాం. ఈ ఎన్నికల్లో రైతులు కాంగ్రెస్ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయమని మంత్రి హెచ్చరించారు. ఈ ఎన్నికల ముందే కాంగ్రెస్ తాను రైతులకు వ్యతిరేకమని తనకుతానుగా ఒప్పుకుందని అన్నారు. తెలంగాణ రైతులకు రైతుబంధు సకాలంలో దక్కొద్దని కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తోంది అని మంత్రి ధ్వజమెత్తారు. రైతులు మీ డిపాజిట్లు గల్లంతు చేస్తారని రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీని హెచ్చరిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీ మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుందని ఎర్రబెల్లి ధ్వజమెత్తారు. ఢిల్లీలో ఎన్నికల కమిషన్‌ను కలిసి యాసంగి రైతుబంధు ఆపాలని ఫిర్యాదు చేయడం దారుణమని అన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఎంత వ్యతిరేకత ఉందనేది ఈ ఫిర్యాదుతో తెలుస్తుందన్నారు. రైతుబంధు కొత్త పథకం కానే కాదని, గత ఆరు సంవత్సరాలుగా నడుస్తోందని, ఇప్పటి వరకు 11 సార్లు 11 విడతలుగా రూ. 75 వేల కోట్లు నేరుగా రైతులకు బదిలీ చేశామని గుర్తు చేశారు. నాకు తెలిసి ఈ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంత పెద్ద ఎత్తున రైతులకు నగదు బదిలీ చేయలేదని, ఇలాంటి అద్భుత పథకాల సృష్టికర్త కేసీఆర్ అని మంత్రి స్పష్టం చేశారు. రైతాంగాన్ని ఎలా ఆదుకోవాలో అన్న రీతిలో ఈ దేశానికి దశ దిశ చూపించినరు కేసీఆర్ అని అన్నారు. రైతుబంధును కేంద్రం కాపీకొట్టి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి అని తెచ్చింది వాస్తవం కాదా అని చెప్పాలని అన్నారు. అనేక రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ తరహాలో అమలు చేస్తున్నాయి. రైతులు కాంగ్రెస్ పార్టీకి ఓటేసే పరిస్థితి లేదని ఈ రోజు కాంగ్రెస్ పార్టీకి అర్థమైపోయిందని, అందుకే ఇలాంటి ఫిర్యాదు చేసిందన్నారు. కాంగ్రెస్ తలకిందుల తప్పసులు చేసినా కాంగ్రెస్ పార్టీకి రైతులు ఓటు వేయరని అన్నారు. 69 లక్షల మంది రైతులకు నగదు బదిలీ కింద రైతుబంధు పథకం అమలవుతుంది. ఈ 69 లక్షల మంది రైతులు బీఆర్‌ఎస్‌కు ఓటేస్తారని, కక్షపూరితంగా, కుట్రతో కాంగ్రెస్ వ్యవహరిస్తోందని మంత్రి మండిపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినా రైతుబంధును కేసీఆర్ ప్రారంభించారు. ప్రజలకు ఏం కావాలో ఆలోచించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న నేత కెసిఆర్ అన్నారు. కాంగ్రెస్ అంటేనే రైతు వ్యతిరేక ప్రభుత్వం అని స్పష్టం చేశారు. వారి హయాంలో రైతులకు కరెంట్ సరిగా ఇవ్వలేదన్న విషయం తెలంగాణ యావత్తూ తెలుసన్నారు.



## బీజేపీ గెలిస్తే బీసీ సీఎం

(మొదటి పేజీ తరువాయి..)

లక్ష్యం. రాహుల్‌గాంధీను పీఎం చేయడమే సోనియా లక్ష్యం. బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం అని అమిత్‌షా తెలిపారు. అందుకే తెలంగాణలో బీజేపీకి అధికారం ఇవ్వాలని, పార్టీ గెలిస్తే సీఎంగా బీసీ వ్యక్తిని నియమిస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామన్న సీఎం కేసీఆర్ హామీలు ఏమయ్యాయని అమిత్ షా ప్రశ్నించారు. కుటుంబ పార్టీలు ఎప్పటికీ తెలంగాణను అభివృద్ధి చేయలేవని అన్నారు. కేటీఆర్‌ను సీఎం చేయాలని కేసీఆర్ అనుకుంటున్నారని, రాహుల్ ను ప్రధానిని చేయాలని సోనియా అనుకుంటున్నారని అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ దళితులు, పేదల వ్యతిరేక పార్టీ అని అన్నారు. పేద వారి కోసం కేంద్ర ప్రభుత్వం నాలుగేళ్లుగా నెలకు 5 కిలోల చొప్పున ప్రతి వ్యక్తికి ఉచిత బియ్యం ఇస్తున్నామని అన్నారు. అయోధ్యలో రామజన్మభూమిలో రామ మందిరం నిర్మించాలా వద్దాఅని 550 ఏళ్ల నుంచి అక్కడ రామ మందిరం నిర్మించాలని పోరాడుతున్నాం. జనవరి నెలాఖరు నాటికి ఆ ఆలయంలో ప్రధాని మోదీ ప్రాణ ప్రతిష్ఠ చేయనున్నారు. ఈసారి తెలంగాణలో బీజేపీని గెలిపిస్తారా? మళ్లీ ప్రధానిగా మోదీని గెలిపిస్తారా? కమలం గుర్తుకు ఓటేస్తారా? అందరూ రెండు చేతులు పైకెత్తి గట్టిగా చెప్పండి' అని అమిత్ షా తన ప్రసంగాన్ని ముగించారు.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఒక రాజకీయ అజ్ఞాని అంటూ టీపీసీసీ చీఫ్ కిషన్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. నివురు గప్పిన నిప్పులా తెలంగాణ ప్రజలున్నారన్నారు. బీఆర్‌ఎస్, బీజేపీ ఒక్కటేనని రాహుల్ గాంధీ అంటున్నారని.. అసలు బీఆర్‌ఎస్‌కు బీ టీం కాంగ్రెసేనన్నారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌ను కంట్రోల్ చేసేది ఓవైసీ అని పేర్కొన్నారు. అమ్ముడు పోయే పార్టీ కాంగ్రెస్ అని.. కొనుగోలు చేసే పార్టీ బీఆర్‌ఎస్ అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ఒక మాఫియా చేతిలో బందీగా ఉందన్నారు. కుటుంబ, అవినీతి పాలన నుంచి తెలంగాణను విముక్తి కల్పిస్తామన్నారు. బీజేపీపై కారు కూతలు కూస్తే సంహించేది లేదన్నారు. రాహుల్ గాంధీకి తెలంగాణపై అవగాహన లేదని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## 45 మందితో కాంగ్రెస్ రెండో జాబితా

(మొదటి పేజీ తరువాయి..)

నోటిఫికేషన్ జారీకానుండడంతో రెండు మూడు రోజుల్లోనే పెండింగ్‌లో ఉన్న సీట్లను కూడా ఖరారు చేయనున్నారు. తాజాగా పార్టీలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మునుగోడు సీటును కేటాయించారు.

**1. ఉమ్మడి ఆదిలాబాద్:** ఆదిలాబాద్ : కంది శ్రీనివాసరెడ్డి, బోథ్ : బాపూరావ్ రాథోడ్, ముధోల్: భోస్లే నారాయణ రావ్ పటేల్, సిర్పూర్ : రావి శ్రీనివాస్, ఆసిఫాబాద్: అజ్మీరా శ్యామ్, ఖానాపూర్ : ఎడ్మ బొజ్జు.

**2. నిజామాబాద్:** నిజామాబాద్ (గ్రామీణ): రేకులపల్లి భూపతిరెడ్డి, ఎల్లారెడ్డి : మదన్‌మోహన్‌రావ్,

**3. కరీంనగర్:** చొప్పదండి : మేడిపల్లి సత్యం, హుజురాబాద్ : ఒడితెల ప్రణవ్, కోరుట్ల : జువ్వాడి నర్సింగరావ్, హుస్నాబాద్ : పొన్నం ప్రభాకర్ గౌడ్.

**4. వరంగల్:** జనగాం : కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, పరకాల : రేవూరి ప్రకాశ్ రెడ్డి, వరంగల్ వెస్ట్ : నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఈస్ట్ : కొండా సురేఖ, వర్ధన్నపేట : కేఆర్ నాగరాజు, పాలకుర్తి: ఎం.యశస్విని, మహబూబాబాద్ : డాక్టర్ మురళీ నాయక్.

**5. మెదక్:** నర్సాపూర్ : ఆవుల రాజిరెడ్డి, సిద్దిపేట : పూజల హరికృష్ణ, దుబ్బాక : చెరుకు శ్రీనివాసరెడ్డి.


**6. రంగారెడ్డి:** తాండూర్ : బుయ్యని మనోహర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం : మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎల్బీనగర్ : మధు యాష్కీ, మహేశ్వరం : కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, రాజేంద్రనగర్ : కస్తూరి నరేందర్, శేరిలింగంపల్లి : జగదీశ్వర్ గౌడ్, కూకట్‌పల్లి : బండి రమేశ్.

**7. హైదరాబాద్:** అంబర్‌పేట్ : రోహిన్ రెడ్డి, ఖైరతాబాదు : పి.విజయారెడ్డి, జూబ్లీహిల్స్ : అజారుద్దీన్, సికింద్రాబాద్ కంటోన్మెంట్: డాక్టర్ గుమ్మడి వెన్నెల.

**8. మహబూబ్‌నగర్:** నారాయణ్ పేట్: డాక్టర్ పర్ణిక చిట్టెంరెడ్డి, మహబూబ్‌నగర్: ఎన్నం శ్రీనివాసరెడ్డి, జడ్చర్ల: అనిరుధ్ రెడ్డి, దేవరకద్ర: జి మధుసూధన్ రెడ్డి, మక్తల్: వాకిటి శ్రీహరి, వనపర్తి: జి. చిన్నారెడ్డి.

**9. నల్లగొండ:** దేవరకొండ: బాలూ నాయక్, మునుగోడు: కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, భువనగిరి: కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

**10. ఖమ్మం:** పినపాక: పాయం వెంకటేశ్వర్లు, ఖమ్మం: తుమ్మల నాగేశ్వరరావు, పాలేరు: పొంగులేటి శ్రీనివాసరెడ్డి.




## కులం, మతం, గుణం చూసి ఓటెయ్యండి

నేటి ఫోకస్ న్యూస్, రాజన్న సిరిసిల్ల–అక్టోబర్27:

కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే ఓట్లు దండుకోవడానికే కులమతాల పేరుతో కొందరు నాయకులు ముందుకు వస్తారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. కులం, మతం కాదు, గుణం చూసి ఓటెయ్యండి అని కేటీఆర్ పిలుపునిచ్చారు. అభివృద్ధి నా కులం, సంక్షేమం నా మతం. నేను పని చేస్తాను అనుకుంటేనే నాకు ఓటెయ్యండి అని కోరారు. సిరిసిల్ల పట్టణంలో బీఆర్‌ఎస్ పార్టీ యువ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సమ్మేళనంలో యువకులు, బీఆర్‌ఎస్ యూత్ నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడారు. సిరిసిల్ల చరిత్రలో మొదటిసారి 2014లో సిరిసిల్ల ఎమ్మెల్యేకు మంత్రి పదవి వచ్చిందని కేటీఆర్ గుర్తు చేశారు. తనకో గుర్తింపు ఉందంటే, దానికి కారణం మీరే. పద్నాలుగు సంవత్సరాలుగా తన పనితీరు మీ ముందుంది. మీ తలరాత రాసుకునేది మీరే, దాన్ని మంచిగా ఉపయోగించుకొండి అని మంత్రి సూచించారు. 'ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. అదే సోషల్ మీడియాలో సమాధానాలు చెప్పండి. గతంలో సిరిసిల్లకు.. ఇప్పటి సిరిసిల్లకు తేడాను సోషల్ మీడియాలో ప్రచారం చేయండి. సిరిసిల్ల ఒకప్పుడు ఉరిసిల్లగా ఉండే, కాని ఇప్పుడు ఎలా అభివృద్ధి చెందిందో తెలపండి. నేతన్నా ఆత్మహత్య వద్దంటూ సిరిసిల్ల గోడలపై రాతలు ఉండేవి. సిరిసిల్లలో ఇన్ని విద్యాసంస్థలు వస్తాయని కలలో కూడా ఎవరూ అనుకోలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులందరూ సిరిసిల్ల, గజ్వేల్?లోనే అభివృద్ధి అంటుంటే, సిరిసిల్ల నాయకులు మాత్రం సిరిసిల్లలో అభివృద్ధి ఏం లేదని అంటున్నారు. కేసీఆర్ న్యాయకత్వం మానేరును సజీవ ధారగా మార్చింది. దేశంలో ఎక్కడా లేని విధంగా సిరిసిల్లలో వర్కర్ టు ఓనర్ పథకాన్ని తీసుకొస్తున్నాం. సంక్షేమం, అభివృద్ధి అన్ని రంగాల్లో పురోభివృద్ధిని సాదిస్తున్నాం. కాంగ్రెస్, బీజేపీ వాళ్ళకు మాత్రమే అభివృద్ధి కనబడటం లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు.



# ఎర్రబెల్లి నామినేషన్ ఖర్చులకు రూ. పదివేలు అందజేత..

(నేటి ఫోకస్ న్యూస్-జనగామ,అక్టోబర్27)

జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావునామినేషన్ ఖర్చులకు రాయపర్తి, తొర్రూరు, పెద్ద వంగర కుట్టు శిక్షణ ట్రైనర్లు 10 వేల రూపాయలు జమ చేసి ఇచ్చారు. ప్రభుత్వ పేదరిక నిర్మూ లన సంస్థ, ఎర్రబెల్లి ట్రస్టు అధ్వర్యంలో గత కొద్ది రోజులుగా ఉచిత శిక్షణ కొనసా గుతున్నది. కాగా, శిక్షణ ఇచ్చిన ట్రైనర్లు తమ కృతజ్ఞతను చాటుకుంటూ, చందాల రూపంలో వేసుకొని ఆ మొత్తాన్ని మంత్రి ఎర్రబెల్లికి శుక్రవారం అందజేసి తమ పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి వారికి ధన్యవాదాలు తెలిపారు.



# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బిఆర్ఎస్ పాలన : ఇంద్రకరణ్‌రెడ్డి

(నేటి ఫోకస్ న్యూస్, నిర్మల్-అక్టోబర్27)

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తున్నారని, ప్రజా, రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలంటే మరోసారి బీఆర్ఎస్ ను ఆశీర్వ దించాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్ నుంచి మంత్రి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టా రు. పలు వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ..ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వృద్ధు లను, మహిళలను ఆప్యాయంగా పలుకరిస్తూ..అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు కేసీఆర్ మేనిఫెస్టోను వివరిస్తూ..మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అహర్నిషలు కృషి చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉన్న హామీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. కేసీఆర్ భరోసా పేరుతో ప్రవేశపెట్టి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని తెలిపారు. ఆలు లేదు చూలు లేదు..కొడుకు పేరు సొమలింగయ్య అన్నట్లు కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని ఎద్దేవా చేశారు. రైతుబంధు ఆపాలని కుట్రలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. రైతు వ్యతిరేఖ కాంగ్రెస్ పార్టీని అడుగడుగునా నిలదీయాలని పిలుపు నిచ్చారు. అంతకుముందు మంత్రి బంగల్‌పేట్‌లోని మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు.

## కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి: పద్మాదేవేందర్

నేటి ఫోకస్ న్యూస్, మెదక్-అక్టోబర్ 27:

సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించిందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. పలు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పార్టీలో కొత్తగా చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెప్ పార్టీ నాయకులు మాయ మాటలతో ఓట్ల కోసం వస్తున్నారు. అలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మళ్లీ కాగ్రెస్ పార్టీకి ఓటెస్తే కరెంట్ కోతలతో రాష్ట్రం చీకట్లోకి వెళుందన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తించి మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నాయకుల మాటలు విని ఆ పార్టీకి ఓటు వేశారో ఇక అంతేగతి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రస్తుతం కొనసాగుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరో మారు అవకాశం ఇవ్వాలని సూచించారు. తెలంగాణలో ప్రస్తుతం కనిపిస్తున్న అభివృద్ధి చాలా బాగున్నదని, పది సంవత్సరాల కాలంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు.





# మాయచేసే వారిపట్ల జాగ్రత్త

- ధరణిని వద్దంటున్న వారిని బంగాళాఖ్శాతంలో కలపాల్సిందే
- బిఆర్ఎస్ వల్లనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమయ్యింది
- మానుకోట జిల్లా అయ్యింది..అభివృద్ధి సాధించింది
- మహబూబాబాద్ సభలో సిఎం కెసిఆర్ వెల్లడి

నేటి ఫోకస్ న్యూస్, మహబూబాబాద్-అక్టోబర్ 27:



ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి కానీ, అందులో ప్రజలే గెలవాలని సీఎం కేసీఆర్ అన్నారు. మాయ చేసేవారిని గెలిపించవద్దని కోరారు. గత రెండు దఫాలుగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ ను గెలిపించుకున్నారని, అద్భుతమైన ప్రగతి చూస్తున్నారని అన్నారు. మహబూబాబాద్‌కు పరిశ్రమలు కూడా రావాలని ఎమ్మెల్యే శంకర్ నాయక్ కోరారని అన్నారు. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్ లో కూడా రైతులకు 24 గంటలు కరెంటు ఇవ్వడం లేదని అన్నారు. పక్కన కర్ణాటక లో కూడా 24 గంటల కరెంటు హామీ ఇచ్చి ఇప్పుడక్కడ పొలాలు ఎండబెడుతున్నారని విమర్శించారు. మహబూబాబాద్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్ నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ధరణి తీసేసి బంగాళాఖాతం లో విసిరేస్తామని రాహుల్ గాంధీ, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అంటున్నారని గుర్తు చేశారు. బంగాళా ఖాతంలో వేస్తామన్న వారినే తీసి బంగాళాఖాతంలో వేస్తామని అన్నారు. ధరణి వల్ల రైతు బంధు, రైతు బీమా డబ్బులు నేరుగా బ్యాంకు ఖాతాలోకి వస్తున్నాయని అన్నారు. పోడు సాగుదారులు అందరికీ పట్టాలు ఇచ్చామని, గతంలో వారిపై నమోదు చేసిన కేసులు మొత్తాన్ని మాఫీ చేశామని చెప్పారు. పోడు పట్టాలు ఇవ్వడమే కాకుండా, వారికి రైతు బంధు ఇచ్చామని చెప్పారు. తెలంగాణ వచ్చింది కాబట్టి మహబూబాబాద్ జిల్లా అయింది. పట్టుబట్టి జిల్లా చేయించిన. అభివృది ఫలితాలు కన్పిస్తున్నాయి. అకేరు, మున్నేరు నది పొడవునా నీళ్లు పుష్కలంగా ఉన్నాయి. అద్భుతంగా పంటలు పండిస్తున్నారు. మహబూబాబాద్‌లో ధనలక్ష్మి, ధాన్య లక్ష్మి కళకళలాడుతున్నాయి. రెండు ఎలక్షన్లలో శంకర్ నాయక్ ను గెలిపించినందుకు అభివృద్ధిని చూస్తున్నారు. మీ ఊర్లకు పోయి నేను చెప్పినదాన్ని చర్చించండి. నిజమేంటో తెలుసుకోండి. మాకు పరిశ్రమలు రావాలని, బయ్యారం ఉక్కు పరిశ్రమ రావాలని కోరుతున్నారని అన్నారు. ప్రధానమంత్రి రాష్ట్రం గుజరాత్ లో కూడా 24 గంటల కరెంటు సరఫరా లేదు. వాళ్లు వచ్చి ఇక్కడ ధర్నాలు చేస్తున్నరు. నాడు ఎరువుల కోసం చెప్పులు లైన్లలో పెట్టినం. నేడు పుష్కలంగా ఎరువుల లభ్యం అవుతున్నాయి. ధాన్యం అమ్మితే నేరుగా బ్యాంకు ఖాతాలో జమయితా ఉన్నాయి. రైతు బందు డబ్బులు నేరుగా బ్యాంకు ఖాతాలోకి వస్తున్నాయి. ధరణితో లాభాలే ఉన్నాయి కానీ, నష్టాలు లేవు. మీ భూమి మీద మీకే అధికారం బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టబెట్టింది. ధరణి పోతే పైరవీ కారులు అధికారులు మళ్లా లంచాల వ్యవహారం మొదటికొస్తాయి. నేడు నేరుగా మీ ఖాతాల్లోకి వస్తున్నాయి. బీఆర్ఎస్ సర్కార్ వస్తే ఎటువంటి పైరవీలకు ఆస్కారం ఉండదు. పదేళ్ల నుంచి ప్రజారాజ్యం నడుస్తున్నది. 25 వేల ఎకరాలకు పోడు పట్టాలిచ్చినం. పోలీస్ కేసులు రద్దు చేసినం. రైతుబంధు, భీమా కూడా ఇచ్చినం. మేం ఎలక్షన్ల పేరుతో అబద్ధాలు చెప్పం. సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్నాం. మళ్లీ అధికారంలోకి రాగానే రైతు బంధును క్రమంగా 16 వేలు చేస్తాం. పెన్షన్లు కూడా పెంచుకుందాం, మహిళలకు 3 వేల రూపాయలు ఇస్తాం. విద్యాసంస్థలను కూడా పెంచుతాం. తెలంగాణలో అద్భుతమైన అభివృద్ధి జరిగింది. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించండి. 60 ఏళ్లు మోసం చేసిన కాంగ్రెస్ నయా మోసం, నయా అబద్ధాలు చెప్తుతూ మళ్లీ మీ ముందుకు వస్తుంది. దయచేసి వారికి ఓటు బుద్ధి చెప్పండి. ఇంత భారీ ఎత్తున తరలివచ్చిన జనాన్ని చూస్తే ఈ సభ ద్వారా బీఆర్ఎస్ గెలవబోతుందని రుజువయిందని కేసీఆర్ అన్నారు.



# ఈసారి హుజూర్‌నగర్‌లో ఉత్తమ్ గెలుపు కష్టమే!

- హుజూర్‌నగర్‌ను అన్నివిధాలుగా అభివృద్ధి చేసిన బిఆర్ఎస్

(నేటి ఫోకస్ న్యూస్-హుజూర్‌నగర్,అక్టోబర్27)



కాంగ్రెస్ కంచుకోటల్లో ఒకటి హుజూర్‌నగర్. గెలిపించిన ప్రజలను గాలికి వదిలేయడంలో ఆ పార్టీ ప్రదర్శించే వైఖరినే ఉత్తమ్ అమలు చేశారు. 2009, 2014, 2018 వరుసగా మూడు ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ సాధించిన ఆయన.. 2019లో ఎంపీగా గెలిచి హస్తిన బాటపట్టారు. ఆపై జరిగిన ఉప ఎన్నికలో హుజూర్‌నగర్‌లో గులాబీ జెండా రెపరెపలాడింది. ఎంపీగా గెలిచిన ఉత్తమ్ రాజీనామాతో 2019లో ఉపఎన్నిక జరిగింది. ఆ పోరులో ఉత్తమ్ సతీమణి పద్మావతిపై బీఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి 43వేల పైచిలుకు మెజారిటీతో విక్టరీ సాధించారు. గులాబీ పార్టీ గెలుపుతో హుజూర్‌నగర్ పురోగతి మొదలైంది. ఉమ్మడి రాష్ట్రంలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలూ పారిశుద్ధ్యం సమస్యతో సతమతమయ్యేవి. అభివృద్ధిలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందాన ఉండేది. ఎన్నికల వేళ ప్రజలకు భారీగా హామీలిచ్చే ఉత్తమ్.. వాటిని అమలు చేయడంలో మాత్రం అంతే ఉత్సాహం కనబర్చేవారుకారని స్థానికుల మాట. పార్టీలో సీనియర్ నేతగా, మంత్రిగా పనిచేసిన అనుభవం నియోజకవర్గ పురోగతికి పనికిరాలేదని కాంగ్రెస్ మద్దతుదారులు సైతం విమర్శించేవారు. తన పలుకుబడితో ప్రజా సంక్షేమాన్ని పట్టాలెక్కిస్తే తమ ప్రాంతం రూపురేఖలు మారిపోయేవి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కేవలం ఏడువేల మెజారిటీతో గట్టెక్కడం, 2019 ఉప ఎన్నికలో పద్మావతి భారీ తేడాతో ఓడిపోవడమే ఉత్తమ్ పనితీరుకు నిదర్శనం. ఆయన చేపట్టిన అభివృద్ధి ఏపాటిదో దారులు లేని ఊళ్లే చెబుతాయి. నాలుగు సబ్‌స్టేషన్లు, రెండు పునరావాస కేంద్రాలు, డిగ్రీ కళాశాల మంజూరు ఇవ్వే విజయాలుగా కనిపిస్తాయి. ఓ దవాఖాన, షాదీఖాన తనను మూడుసార్లు గెలిపించిన ప్రజలకు ఇచ్చిన ఆత్మీయ కానుకలు. తెలంగాణ వచ్చిన నాటి నుంచి నిజమైన సంక్షేమ ఫలాలు హుజూర్‌నగర్ ప్రజలకు చేరువయ్యాయి. ఉప ఎన్నిక సందర్భంగా నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు పూర్తయి హుజూర్‌నగర్ నసీబు మారింది. గడప గడపనూ సంక్షేమ పథకాలు పలకరిస్తున్నాయి. హుజూర్‌నగర్ మున్సిపాలిటీకి రూ.60 కోట్లు, నేరేడుచర్ల మున్సిపాలిటీకి రూ.50కోట్లు, ప్రతి గ్రామ పంచాయతీకి రూ.20 లక్షలు, ఒక్కో మండలానికి రూ.30 లక్షలు నిధులు అందివ్వడంతో ప్రతి గ్రామానికి, పట్టణాకి కొత్తరూపు వచ్చింది. మిర్యాలగూడ- కోదాడ ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా నేరేడుచర్ల, హుజూర్‌నగర్‌లో రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటైంది. హుజూర్‌నగర్ రెవెన్యూ డివిజన్ కావడంతో ఆర్డీవో కార్యాలయం వచ్చింది. ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుతో కార్మికులకు మెరుగైన వైద్యం చేరువైంది. నూతనంగా నిర్మించిన బంజారాభవన్ గిరిజన బిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. రూ.1,639 కోట్లతో లిఫ్టులు ఏర్పాటు చేయడంతో నియోజవర్గంలో సాగునీటి స్థిరీకరణ జరిగింది. రూ.27కోట్లతో చెక్‌డ్యాంలు నిర్మించడంతో భూగర్భ జలాల మట్టం పెరిగింది. రూ.58.82 కోట్లతో మిషన్ కాకతీయ కింద 126 చెరువులు పునరుద్ధరించారు. రూ.5.66 కోట్లతో నూతన వంతెనలు నిర్మించారు. మన ఊరు- మన బడి కింద ఎన్నో పాఠశాలలు కొత్త హంగులు సంతరించుకున్నాయి. అవసరార్థులకు రూ.10.77 కోట్లు సీఎం సహాయ నిధి అందింది. దళితబంధు, రైతుబంధు పథకాలు జనజీవనాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దాయి. గురుకులాలు, కొత్త పాఠశాలలతో విద్యా వ్యవస్థ బాగుపడింది. ఘనంగా ప్రకటించిన హామీలను నెరవేర్చలేక తమను గాలికొదిలేసిన ఉత్తమ్‌కు మరోసారి ఓటమి తప్పదనీ, ఇచ్చినమాటకు కట్టుబడి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన సైదిరెడ్డి విజయం తథ్యమనీ చెబుతున్నారు హుజూర్‌నగర్ ఓటర్లు.

# ఉద్యమానికి వరంగల్ కేంద్రంగా పనిచేసింది: వినోద్‌కుమార్

(నేటి ఫోకస్ న్యూస్, వరంగల్-అక్టోబర్27)

తెలంగాణ ఉద్యమానికి వరంగల్ కేంద్రంగా పనిచేసిందని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ అన్నారు. అన్ని రాజకీయ పార్టీ లను ఒప్పించి తెలంగాణ సాధించామని తెలి పారు. 2009లో తెలంగాణ ఇచ్చినట్టే ఇచ్చిన కాంగ్రెస్ వెనక్కి లాక్కుందని విమర్శించారు. అప్పుడే తెలంగాణ రాష్ట్రం సిద్ధించి ఉంటే శ్రీకాంతాచారి లాంటి వాళ్లు ఆత్మబలిదానాలు చేసుకునేవారు కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, వర్ధన్నపేట ఆరూరి రమేశ్‌తో కలిసి ఆయన మీడియాతో మా ట్లాడారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోభివృద్ధి చెందిందన్నారు. తెలం గాణ ఏర్పడిన తర్వాత కర్ఫ్యూలు, 144 సెక్షన్లు లేవని చెప్పారు. హైదరాబాద్ న్యూయార్క్‌లా ఉందని సినీ నటుడు రజనీకాంత్ మెచ్చు కున్నారని గుర్తుచేశారు. పార్లమెంటులో ప్రతి రోజు తెలంగాణ ప్రగతి మార్మోగుతుందని చెప్పారు. కరోనా వల్ల మూడేండ్లపాటు రాష్ట్రా నికి ఆర్థిక ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. అయినా తెలంగాణ ఆర్థికంగా అగ్రగామిగా ఉందని ఆర్బీఐ చెప్పిందన్నారు. ఇదంతా ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతోనే సాధ్య మైందని స్పష్టం చేశారు. మిషన్ కాకతీయతో చెరువు కట్టలకు రక్షణ ఏర్పడిందని, తద్వారా భూగర్భ జలాలు పెరిగాయని చెప్పా రు. భూగర్భ జలాల పెరుగుదల ఐఏఎస్ ట్రైనీ లకు పాఠమైందని వెల్లడించారు. 24 గంటల నిరంతర విద్యుత్, రైతుబంధుతో, రైతుబీమాతో తెలంగాణ రైతులు భరోసాతో ఉన్నారని వెల్ల డించారు. కేసీఆర్ బీమాతో పేదలకు ఇంట్లో ధీమా అని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల గోదవారి నది 250 కిలోమీటర్లు నిండు కుండా ఉందని వినోద్ కుమార్ అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో 7 వేల మెగా వాట్లుగా ఉన్న విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 26 వేల మెగావాట్లకు పెంచామని చెప్పారు. 33 జిల్లాల్లో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశామని తెలిపారు. కొత్త మెడికల్ కాలేజీలతో అదనంగా 10 వేల మెడికల్ సీట్లు అందు బాటులోకి వచ్చాయని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ అన్నారు.

# కేసీఆర్ అంటే నమ్మకం.. కాంగ్రెస్ అంటే నాటకం

- కాంగ్రెస్ నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు : హరీశ్‌రావు

(నేటి ఫోకస్ న్యూస్-ఇబ్రహీంపట్నం,అక్టోబర్27)

కేసీఆర్ అంటే ఒక నమ్మకం.. కాంగ్రెస్ అంటే నాటకమని మంత్రి హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులపై పగపట్టిందని విమర్శించారు. రైతుబంధు ఇవ్వొద్దని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అంటే మాటలు, మూటలు, ముఠాలు దుయ్యబట్టారు. రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో ఏర్పాటుచేసిన ఇబ్రహింపట్నం బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి బూత్‌కమిటీ నాయకుల సమావేశానికి మంత్రి హరీశ్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో గెలువలేని అభ్యర్థులు కూడా నేనే సీఎం అంటున్నారని ఎద్దేవా చేశారు. ఆ పార్టీ నాయకులకు పదవుల మీద యాస తప్ప పనిమీద లేదని విమర్శించారు. చావనోట్లో తలపెట్టి కేసీఆర్ తెలంగాణ సాధించారని మంత్రి చెప్పారు. ఎవరెన్ని గిమ్మిక్కులు చేసినా కేసీఆర్ హ్యాట్రిక్ కొడతారని నమ్మకం వ్యక్తం చేశారు. కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయకుండా కిషన్ రెడ్డి పారిపోయారని గుర్తుచేశారు. ఇలాంటి నాయకులా కేసీఆర్‌కు పోటీ అని విమర్శించారు. కేసీఆర్‌కు పనితనం తప్పా.. పగతనం లేదని స్పష్టం చేశారు. రైతుబంధును సృష్టించిందే సీఎం కేసీఆర్ అని చెప్పారు. రైతుల దగ్గర పన్నులు వసూలు చేసింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. రైతుకే పెట్టుబడి ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీ అన్నారు. రైతుబంధు ఇచ్చి వ్యవసాయాన్ని పండుగలా చేశామని తెలిపారు. పంటపెట్టుబడి సాయం కింద రూ.72 వేల కోట్లు ఇచ్చామన్నారు. కర్ణాటకలో రైతులకు 3 గంటలు కూడా కరెంటు రావడం లేదని చెప్పారు. మహిళల కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. అందువల్ల మహిళలంతా ముఖ్యమంత్రి వైపే ఉన్నారని స్పష్టం చేశారు. మిషన్ భగీరథతో ఇంటింటికీ మంచినీళ్లు ఇస్తూ తాగు నీటి కష్టాలు తీర్చారన్నారు. తెలంగాణ ఆచరిస్తది.. దేశం అనుసరిస్తదని మంత్రి అన్నారు. మరోసారి అధికారంలోకి వస్తే రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, సౌభాగ్యలక్ష్మి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కోటి కుటుంబాలకు కేసీఆర్ బీమా అందిస్తామన్నారు. కేసీఆర్ బీమాతో రాష్ట్రంలో ప్రతి ఇంటికి ధీమా అన్నారు. తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు.

నేటి ఫోకస్ న్యూస్





# అర్జీత్ సింగ్ వాయిస్‌కు ఫిదా అవ్వాల్సిందే..

## యానిమల్ నుంచి రెండో పాట లాంచ్..

**బాలీవుడ్ స్టార్ హీరో** రణ్‌బీర్‌కపూర్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం యానిమల్. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్నాడు. కన్నడ సోయగం రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం యానిమల్ నుంచి అంటూ సాగే రెండో పాటను లాంఛ్ చేశారు మేకర్స్. సిద్దార్థ్-గరిమా రాసిన ఈ పాట ను శ్రేయాస్ పురానీ కంపోజిషన్‌లో పాపులర్ సింగర్ అర్జీత్ సింగ్ పాడాడు. ఆదా తేరా ఇష్క్.. ఆదా మేరా అం టూ అర్జీత్ సింగ్ మ్యాజికల్ వాయిస్‌తో సాగుతున్న ఈ పాట సినిమాకే హైలెట్‌గా నిలిచిపోనుందనడంలో ఎలాం టి సందేహం లేదు. యానిమల్ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన పోస్టర్లు నెట్టింట హల్‌చల్ చేస్తూ.. సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. హీరోహీరోయిన్ల పై ఎమోషనల్‌గా సాగే ఈ పాటను హిందీతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల చేశారు. తండ్రీకొడుకుల రిలేషన్ షిప్ నేపథ్యంలో సాగునున్న ఈ చిత్రంలో బాబీ డియోల్, అనిల్ కపూర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. యానిమల్ పవర్ ఫుల్ గ్యాంగ్‌స్టర్ డ్రామా, బలమైన ఫ్యామిలీ ఎమోషన్స్‌తో సూపర్ థ్రిల్ అందించేలా ఉండబోతుందని బీటౌన్ సర్కిల్ టాక్. యాక్షన్, రొమాన్స్, ప్రతీకారం, డ్రామా, థ్రిల్, సంగీతం.. ఇలా ప్రతీ ఎలిమెంట్‌తో సిని మా ఫుల్ మీల్స్‌లా ఉండనుందట. యానిమల్ చిత్రాన్ని భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, కృషన్ కుమార్, మురద్ ఖేతని నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో డిసెంబర్ 1న ప్రపంచ వ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# ఈసారి డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్..

## జిగర్ తండ డబుల్ ఎక్స్ స్టిల్స్ వైరల్..



**కోలీవుడ్ నుంచి రాబోతున్న** ఫన్ మాస్ ఎంటర్‌టైనర్ జిగర్ తండ డబుల్ ఎక్స్. గ్యాంగ్ స్టర్ డ్రామా నేపథ్యం లో కార్తీక్ సుబ్బరాజు డైరెక్షన్‌లో వస్తోన్న ఈ మూవీలో రాఘవా లారెన్స్, ఎస్‌జే సూర్య ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ సారి డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్.. జిగర్ తండ డబుల్ ఎక్స్ వర్కింగ్ స్టిల్స్ వైరల్ కోలీవుడ్ నుంచి రాబోతున్న ఫన్ మాస్ ఎంటర్‌టైనర్ జిగర్ తండ డబుల్ ఎక్స్ . కోలీవుడ్ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు డైరెక్ట్ చేస్తున్నాడు. 2014లో యాక్షన్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన జిగర్‌తండ చిత్రానికి సీక్వెల్‌గా వస్తోంది. గ్యాంగ్ స్టర్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో రాఘవా లారెన్స్, ఎస్‌జే సూర్య ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. జిగర్ తండ డబుల్ ఎక్స్ వర్కింగ్ స్టిల్స్‌ను షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇప్పటికే విడుదల చేసిన జిగర్ తండ డబుల్ ఎక్స్ టీజర్ కు అద్భుతమైన స్పందన వస్తోంది. ఈ సారి డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ గ్యారంటీ అని వర్కింగ్ స్టిల్స్ చెబుతున్నాయి. రాఘవా లారెన్స్ సర్‌ప్రైజ్ మాస్ లుక్‌లో, ఎస్‌జే సూర్య సూట్‌లో క్లాసీ లుక్‌లో డిఫరెంట్ షేడ్స్ లో కనిపిస్తూ సినిమాపై అంచనాలు పెంచుతున్నారు. ఈ సినిమా దీపావళి సందర్భంగా థియేటర్లలో సందడి చేయనుండగా.. రిలీజ్ డేట్‌పై క్లారిటీ రావాల్సి ఉంది. విడుదల టైం దగ్గరపడుతుండటం తో ప్రమోషన్స్‌పై ఫోకస్ పెట్టారు చిత్రయూనిట్ మెంబర్స్. ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో పాపులర్ ప్రొడక్షన్స్ హౌజ్ సురేశ్ ప్రొడక్షన్స్‌తోపాటు ఏసియన్ సినిమాస్ విడుదల చేయనున్నట్టు ఇప్పటికే అప్‌డేట్ వచ్చింది. తాజాగా ఈ చిత్రాన్ని కేరళలో ఎవరు విడుదల చేస్తారనేదానిపై కూడా క్లారిటీ ఇచ్చారు మేకర్స్.



# వెడ్డింగ్ బెల్స్..

## ఇటలీకి పయనమైన వరుణ్.. లావణ్య

**టాలీవుడ్ స్టార్స్** వరుణ్ తేజ్ కొణిదెల, లావణ్య త్రిపాఠి వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్న విషయం తెలిసిందే. జూన్‌లో అంగరంగ వైభవంగా ఎంగేజ్‌మెంట్ చేసుకున్న ఈ జంట.. నవంబర్ 1వ తేదీన ఇటలీలో డెస్టినేషన్ వెడ్డింగ్ ప్లాన్ చేసుకున్నారు. ఈ వేడుకకు అల్లు, మెగా కుటుంబంతోపాటు అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరు కానున్నారని తెలిసింది. ఈ మేరకు పెళ్లికి మరో నాలుగు రోజులు మాత్రమే ఉండటంతో ఈ జంట ఇటలీ పయనమై వెళ్లింది. శుక్రవారం ఉదయం హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో కాబోయే కొత్త జంట కెమెరా కంటికి చిక్కింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. పెళ్లి తంతులో భాగంగా అక్టోబర్ 30వ తేదీన మెహందీ, హల్దీ వేడుకలు జరగనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇక 1వ తేదీన కుటుంబ సభ్యుల సమక్షంలో వివాహ బంధంతో ఒక్కటికానున్నారు. అనంతరం నవంబర్ 5వ తేదీన మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ సెంటర్‌లో వీరి వివాహ రిసెప్షన్ జరగనుంది. ఇక వీరి వెడ్డింగ్ కార్డ్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆరేళ్ల క్రితం వచ్చిన మిస్టర్ సినిమాలో తొలిసారి వరుణ్, లావణ్య కలిసి నటించారు. ఈ సినిమాతోనే వీరి మధ్య మంచి స్నేహం ఏర్పడింది. ఆ మరుసటి ఏడాది అంతరిక్షం సినిమాలో మరోసారి వీరిద్దరూ కలిసి నటించారు. ఇక అప్పటి నుంచి వీళ్ల స్నేహం కాస్త ప్రేమగా మారిందని తెలుస్తుంది. కాగా ఎంతో కాలంగా వీరిద్దరూ వాళ్ల ప్రేమను గోప్యంగానే ఉంచుతూ వచ్చారు. వీళ్ల రిలేషన్ పై ఎన్ని వార్తలు వచ్చిన వీరిద్దరూ ఎప్పుడూ వాటిపై స్పందించలేదు. చివరికి కుటుంబ సభ్యుల అంగీకారంతో ఇలా డెస్టినేషన్ వెడ్డింగ్‌తో కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు.

# సైలెంట్‌గా ఓటీటీలోకి పెద్దకాపు



**కొత్తబంగారు లోకం,** సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, బ్రహ్మోత్సవం, ముకుంద వంటి కుటుంబ చిత్రాల దర్శకుడిగా మంచిపేరు సంపాదించిన శ్రీకాంత్ అడ్డాల తనదైన శైలికి భిన్నంగా పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తీసిన పెద్దకాపు పార్ట్ 1 నెల రోజుల లోపే సైలెంట్‌గా డిజిటల్ స్ట్రీమింగ్ కు వచ్చేసింది. ఎన్నో అంచనాల మధ్య సెప్టెంబర్ 29న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చి నిరాశపర్చింది. అయితే తాజాగా ఈ చిత్రాన్ని ఓటీటీలో తీసుకువచ్చారు. అమెజాన్ ప్రైమ్ వీడియోలో శుక్రవారం నుంచి స్ట్రీమ్ అవుతున్నది. అఖండ వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత నిర్మాత మిర్యాల శ్రీనివాస్ రెడ్డి నిర్మించిన ఈ సినిమాకు శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వం వహించగా నూతన నటులు విరాట్ కర్ణ, ప్రగతి శ్రీవాత్సవలు హీరోహీరోయిన్లుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. 1980 దశకంలో ఆంధ్రలో ఎన్టీఆర్ పార్టీ స్థాపన, ఓ రెండు లంక గ్రామాలలో వర్గాల మధ్య ఆధిపత్యం కోసం జరిగిన రక్తపాతం చుట్టూ అల్లుకున్న కథ ఆధారంగా ఈ సినిమా తెరకెక్కింది. దర్శకుడు ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కించగా మొదటి భాగం పార్ట్1గా వినాయకచవితి సమయంలో విడుదల చేయగా అశించినంతగా ఫలితం ఇవ్వలేదు. అయితే ఈ క్రమంలో రెండో భాగం వచ్చేది లేనిది మేకర్స్ ఇప్పటివరకు ప్రకటించలేదు.

# 'అన్ని బంధాలు నిలబడవు'

**బాలీవుడ్ ఫైర్ బ్రాండ్** కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో సర్వేశ్ మేవారా దర్శకత్వంలో వహించిన చిత్రం 'తేజస్'. ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో కంగనా మాట్లాడుతూ .. పెళ్లిపై తన అభిప్రాయాన్ని తెలిపింది. అలాగే గతంలో బ్రేకప్ అయిన రిలేషన్స్ గురించి చెప్పుకొచ్చింది. "ప్రతి అమ్మాయి తన పెళ్లి, కుటుంబం గురించి కలలు కంటుంది. నేను కుటుంబ, వివాహ వ్యవస్థను ఎంతో గౌరవిస్తాను. ప్రతి ఆడపిల్లలాగే పెళ్లి చేసుకొని నాకంటూ ఓ కుటుంబం ఉండాలని కోరుకుంటాను. ఇదంతా రానున్న ఐదేళ్లలో జరుగుతుంది. అది కూడా పెద్దలు కుదిర్చిన ప్రేమ వివాహమైతే బాగుంటుంది" అని తెలిపింది. తన రిలేషన్స్ గురించి చెబుతూ అనుబంధం, సంబంధాలు ఎప్పుడూ ఒకేలా ఉంటాయని అనుకోకూడదు. రిలేషన్‌షిప్స్‌లో అందరూ సక్సెస్ కాలేదు. నేను కూడా తెలిసి తెలియని వయసులో ప్రేమలో పడి ఫెయిల్ అయ్యానని కంగనా అన్నారు.

